




నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట

సోమవారం 19 జనవరి 2026


### కలెక్టర్ ఆదేశాలు ....

# పట్టించుకోని అధికారులు?

## అడ్డూ అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు ప్రజావాణిలో ఫిర్యాదులు అధికారుల నిర్లక్ష్యం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలం పరిధిలో అక్రమ వెంచర్లు, గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.అనుమతులు లేకుండా చుట్టూ ప్రహరీ గోడలు, ముఖద్వారాల వద్ద భారీ గేట్లు ఏర్పాటు చేసి, చుట్టుపక్కల రైతులు తమ పొలాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్న సంఘటనలు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వెంచర్లలో అంతర్గత రహదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేకపోవడం,ఎన్‌టీఎల్ పరిధిలో అనుమతులు మించి నిర్మాణాలు చేపట్టడం,ప్రభుత్వ భూములపై ఆక్రమణలు పెరిగిపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజావాణి ఫిర్యాదులపై కలెక్టర్ స్పందన**

ఈ అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు అందడంతో జిల్లా కలెక్టర్ స్పందించి, 27-10-2025న జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి నోటీసులు జారీ చేశారు.అక్రమ కట్టడాలపై విచారణ చేపట్టి నివేదిక

మిగతా 2 లో..

## భక్తులతో కిటకిటలాడిన కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం..



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

మాఘమా అమావాస్య పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు అల్లాదుర్గం టేక్మాల్ పాపన్నపేట కల్హేర్ నిజాంపేట్ నారాయణఖేడ్ తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయ సమీపంలోని కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి

మిగతా 2 లో..

# ఎస్ఐఎస్ఎఫ్ 2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - ఈనెల 19న ప్రారంభానికి సిద్ధమైన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 - సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

దక్షిణ భారతదేశంలో విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్)2026 కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈనెల 19 నుంచి 23 వరకు రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.

మిగతా 2 లో..

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన

## రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి

- మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం...
- ప్లాస్టిక్ వాడమని ప్రమాణం...
- మహిళలకు వడ్డీలేని రుణాలు...
- ప్రత్యేక పథకాలు
- పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు...
- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి.....
- సస్యశ్యామలం చేస్తాం....
- ఎల్లమ్మ చెరువు సుందరీకరణ....
- ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం..



మిగతా 2 లో..

## సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా

# నేటి దినపత్రిక సూర్య

## మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**జిన్నారం మేజర్ న్యూస్:**

మారుతున్న కాలానికి అనుగుణంగా,వినూత్నంగా పత్రికా రూపాంతరం చెందుతూ అటు ప్రజలకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న నేటి దినపత్రిక సూర్య'ను మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ ప్రశంసించారు.ఆదివారం చిట్కుల్ లోనీ ఆయన కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ను ఆయన చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ పత్రికా యజమాన్యానికి, పాఠకులకు,జర్నలిస్టులకు

మిగతా 2 లో..

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి



**సిద్ధిపేట ప్రతినిధి/ హుస్నాబాద్ మేజర్ న్యూస్......**

హుస్నాబాద్ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో అర్హులైన 372 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3520 మంది మహిళలకు కోటి 13 లక్షల రూపాయలు వడ్డీలేని రుణాల చెక్కులను అందించినట్లు తెలిపారు. 18 ఏళ్లు పైనున్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు.ఇల్లు ఒక కళ.. ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు అంటారనీ కాంగ్రెస్ ప్రభుత్వం స్వంత ఇంటి కలను నెరవేరుస్తుందన్నారు.గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా ఇవ్వలేదని ఎద్దేవచేశారు.హుస్నాబాద్ టౌన్ లో మొదటి దశలో 170 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ప్రస్తుతం 370 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.నియోజకవర్గంలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని..ఆ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ తెలిపారు.పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు.అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతంగా ఇల్లు కావాలన్న వారందరికీ ఇస్తున్నామన్నారు.గత 10 సంవత్సరాలుగా భారాస పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని,ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు.దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఎవరికైనా రాకపోతే వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు.మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కా చెల్లెల్లు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా మార్చడానికి ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇప్పటికీ 20 సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసినట్లు చెప్పారు.ప్లాస్టిక్ లో అన్నం తింటే కాన్సర్ కోరి తెచ్చుకున్నట్టేనని ప్లాస్టిక్ వాడమని ప్రమాణశీ చేయాలన్నారు.ఇప్పటికే గ్రామాల్లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. టౌన్ లలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.హుస్నాబాద్ లో అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే కాదు అందరికీ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆదాయం పెంచుకోవడానికి ఇంట్లో నుండి పనులు చేసుకునేలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందన్నారు.త్వరలో పీజీ కాలేజీ వస్తుందన్నారు.శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ హుస్నాబాద్ లో ఏర్పడిందన్నారు.కరీంనగర్ నుండి నాలుగు లైన్ ల రోడ్డు నిర్మాణ చేస్తున్నామని చెప్పారు.హుస్నాబాద్ లో అర్బన్ పార్క్ ఏర్పాటు తో పాటు టూరిజం అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.కోహెడ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం పనులు జరుగుతున్నట్లు తెలిపారు.కరీంనగర్ ,సిద్దిపేట ,జనగామ మధ్యలో ఉన్న హుస్నాబాద్ ను మరింత అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.హుస్నాబాద్ బస్ స్టేషన్ ను అభివృద్ధి చేశామన్నారు.రాబోయే కాలంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామని,హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్లు రాని వారు అప్లికేషన్ పెట్టుకోండి వెంటనే పరిశీలన చేసి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు హైమావతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవో రామ్మూర్తి, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆదేశాలు ....

# పట్టించుకోని అధికారులు?

(మొదటి పేజీ తరువాయి..)

చేపట్టి నివేదిక సమర్పించాలని,అవసరమైతే ప్రత్యేక అధికారుల కమిటీతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

**అమలుకాని ఆదేశాలు అధికారుల నిర్లక్ష్యం**

కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా,ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.సిబ్బంది కొరతే సాకుగా చూపుతూ అధికారులు కలెక్టర్ ఆదేశాలను అమలు చేయడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.హెచ్ఎండిఏ అనుమతుల్లేకుండానే నిర్మాణాలు

కొండాపూర్ మండలం హెచ్ఎండిఏ పరిధిలోకి వెళ్లిన తర్వాత,400 స్క్వేర్ యార్డ్సుకు పైగా నిర్మాణాలకు తప్పనిసరిగా హెచ్ఎండిఏ అనుమతులు అవసరం. మల్కాపూర్, మల్లేపల్లి శివార్లలో నిర్మాణదారులు నిబంధనలను బేఖాతరు చేస్తూ పనులు కొనసాగిస్తున్నారు.తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి ఇప్పటికైనా అధికారులు కలెక్టర్ ఆదేశాలను గౌరవిస్తూ, అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలనికొండాపూర్ మండల ప్రజలు కోరుతున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం..



(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. భక్తులందరికీ కిష్టప్ప గారి సంగమేశ్వర్. దంపతులు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు.. పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ఎస్ఐఎస్ఎఫ్ 2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి



(మొదటి పేజీ తరువాయి..)

దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి ఎంపికైన 210 నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల శాస్త్రవేత్తలు తమ ప్రతిభను చాటిచెప్పేలా 210 ఎగ్జిబిట్స్ తో పాటు ఎన్ జి ఓల ద్వారా 40సైన్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నూతన ఆలోచనలు, పరిశోధనలతో రూపొందిన ఈఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికతకు చేయూతనిస్తూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌ను జనవరి 19న సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. సైన్స్ ఫెయిర్‌ను పకడ్బందీ ఏర్పాట్లతో, భద్రత, వసతులు, సందర్శకుల సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పించనున్నట్లు వెల్లడించారు. సైన్స్ ఫెయిర్‌నుఅధికారులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, బాల మేధావులు, శాస్త్ర సాంకేతిక అభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా తిలకించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## వేంకటేశ్వర స్వామి దయ వల

# ప్రజలంతా సుభిక్షంగా వుండాలి

### దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివా స్ రెడ్డి



తొగుట మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో మాఘ మాసం సందర్భంగా జరుగుతున్న గుట్టకింద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి వారి దయతో ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి,మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయి ముదిరాజ్,సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి,పంది రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన రాములు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు మిద్దె సంతోష్,బెజ్జనబోయిన ప్రవీణ్,వార్డ్ సభ్యులు కల్లెపు భాను చందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్యడి స్వామిచరణ్,నాయకులు పంది నర్సింలు, జంగపల్లి ఆంజనేయులు ప్రశాంత్,రాజు,మురళి,నాగ, రామ్ చరణ్,స్వామి, కనకయ్య,విలేకర్లు రవీందర్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.....

## కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, 'అన్న' నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తు సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, ఆయన వేసిన బాట అనుసరణీయం. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తూటి ఎన్ ఎస్ ఎఫ్. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జహీరాబాద్ పార్లమెంట్ కోశాధికారి , గ్రామం మొదటి వార్డు మెంబెర్ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి ముదిరాజ్ మల్లేష్ నాగరాజ్ పాల్గొనడం జరిగింది

## నకిలీ ఖాతాను నమ్మరాదు.....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...**

సిద్ది పేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ పేరుతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఫేస్బుక్‌లో ఒక నకిలీ ఖాతాను సృష్టించినట్లు సిపి దృష్టికి వచ్చినట్లు ఆదివారం రోజున పత్రికా ప్రకటనలో సిపి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ,సోషల్ మీడియా వినియోగదారులకు సిద్ధిపేట పోలీస్ శాఖ నుండి పలు సూచనలు జారీ చేశారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ పేరుతో ఉన్న ఈ నకిలీ ఖాతాను ఎవరూ నమ్మవద్దన్నారు. అందులో వచ్చే పోస్టులు లేదా సమాచారంతో పోలీస్ శాఖకు ఎలాంటి సంబంధం లేదనీ తెలిపారు. ఆ ఖాతా నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దన్నారు. ఆ ఖాతా నుండి ఎవరైనా మెసేజ్ చేసి డబ్బులు అడిగినా లేదా వ్యక్తిగత సమాచారం కోరినా ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించరాదన్నారు. ఈ నకిలీ ఖాతాపై ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగంలో రిపోర్ట్ చేసినట్లు చెప్పారు .నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసపూరిత ఖాతాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా ఇటువంటి అనుమానాస్పద ఖాతాలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

### కూడవెళ్ళి దక్షిణ కాశి రామలింగేశ్వర ఆలయ జాతర మహోత్సవం సందర్భంగా...

# విద్యుత్ సదుపాయాలు వీధి దీపాల వసతులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్







**దుబ్బాక మేజర్ న్యూస్...**

ఈనెల 18 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు జరిగే దక్షిణ కాశి శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర మహా జాతర సందర్భంగా భక్తులకు విద్యుత్ సదుపాయాలు వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను ప్రారంభించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారులతో అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడుతూభక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో అలాగే జాతరలో ఎలాంటి దోపిడీలు దౌర్జన్యాలు జరగకుండా సీసీ కెమెరాలు ద్వారా నిఘా ఉంచాలని కోరారు. భక్తులు స్నాన ఘట్టాల దగ్గర జాగ్రత్తగా ఉండి చిన్నపిల్లలను అదుపు తప్పకుండా చూసుకోవాలని అన్నారు. జాతర మహోత్సవంలో ఎలాంటి రాజకీయాలు చేయకుండా అంతా ఏకతాటిపై ఉండి జాతర మహోత్సవాన్ని విజయవంతంగా ముగించుకోవాలని కోరారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు అక్బర్ పేట భూంపల్లి మండల సర్పంచ్ ఫోరం ల అధ్యక్షుడు మండల కుమార్ వీర రెడ్డి పల్లి సర్పంచ్ బాల మల్లేశం కూడావెల్లి సర్పంచ్ మౌనిక రాజు రామేశ్వరంపల్లి సర్పంచ్ రజిత దశరథం పిఎసిఎస్ చైర్మన్ షేర్ల కైలాసం విద్యుత్ లైన్మెన్ శంకర్ వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన అబిమానులు..

**దుబ్బాక మేజర్ న్యూస్...**

తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30 వర్దింతి ఘన నివాళి. నిర్వహించారు. ఆయన రూపం తెలుగువారి గుండెల్లో నిరంతరం కొలువై ఉంటుందన్నారు. అన్నగారి ఆశయాలను స్మరిస్తూ. జోహార్ ఎన్టీఆర్ నటనలో ఆయనొక చరిత్ర. రాజకీయాల్లో ఆయనొక విప్లవం. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువుటద్దం ఎన్టీఆర్ కు శతకోటి వందనాలు. దుబ్బాక మున్సిపల్ పట్టణములో బస్టాండ్ ఆవరణలో ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి, అకుల రాములు, ర్యాకం రవీందర్, పెంబర్తి బాస్కర్,రాగుల శంకర్ గౌడ్,డాక్టర్ ప్రకాష్ రావు, దమ్మగొన్ని అంజగౌడ్, మంతురి రాము, దమ్మగొన్ని నవీన్ గౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**శ్రీ కూడవెల్లి పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకోని..**

# ప్రత్యేక పూజలు నిర్వహించిన.. దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...



**దుబ్బాక మేజర్ న్యూస్....**

ఆదివారం రోజున శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి కోసం స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు. దుబ్బాక నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.




# లేబర్ కోడ్లు విబి రాంజీ చట్టం జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై పోరాడుదాం..

## నేడు సిద్ధిపేట జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన సభను జయప్రదం చెయండి...



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండల కేంద్రానికి చేరుకున్న జీపు జాత సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి శశిధర్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక వ్యవసాయ కార్మికుల వ్యతిరేక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొస్తూ దేశ సంపదను లూటీ చేసే కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు, తెచ్చి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తూ కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కును సమ్మె హక్కును వేతనాల భేరసాల హక్కులను పూర్తిగా తొలగిస్తుందని మండిపడ్డారు స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అనేక రంగాల కార్మికులకు పెరుగుతున్న దరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని పోరాడుతుంటే ఉన్న వేతనాలను తగ్గించడానికి కుట్రలు చేస్తుందని స్కీముల ఎత్తేసి కార్మికులను, బడుగు బలహీనవర్గాల ప్రజలను మోసం చేయడానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ నిర్వీర్యానికి వీబీ రాంజీ చట్టం తీసుకువచ్చారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా జాతీయ విత్తన చట్టం మరియు విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి కార్మికులను రైతులను, వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిందని మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ చట్టాన్ని మారుస్తూ పథకం రూపంలో విబి రాంజీ చట్టం తీసుకు వచ్చారని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ స్థాయిలో పేదలు ఉపాధి కోల్పోయి మళ్లీ ఇతర పట్టణాలకు వలసలు వెళ్లే దుస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని దశలవారీగా పూర్తిగా తొలగించే కుట్రలో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్పొరేట్లకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లును ముందుకు తెచ్చారని మండిపడ్డారు. రాజ్యాంగ హక్కు ప్రకారం విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలో ఉండాలి. కానీ కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకీ తీసుకొని రైతులను మోసం చేసే విధంగా కుట్రలు చేస్తుందని విమర్శించారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా జనవరి 16 నుండి 18 వరకు జీపు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. 19న సిద్ధిపేట జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు కార్మికులు రైతులు అధిక సంఖ్యలో ఈ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి సిఐటియు జిల్లా కోశాధికారి జి భాస్కర్ సిఐటియు దుబ్బాక టౌన్ కొంపల్లి భాస్కర్ రైతు సంఘం మండల కార్యదర్శి జగ్గారి శ్రీనివాస్ నాయకులు రాజు కంపే ఎల్లం, మహేష్, ప్రశాంత్ మల్లేశం లక్ష్మీనర్సయ్య సంతోషి లత శారద తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశి శ్రీ కుడవెల్లి రామలింగేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని...

*ప్రత్యేక పూజలు నిర్వహించిన... తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య... భూంపల్లి గ్రామ సర్పంచ్ రంగయ్య గారి జన్న రెడ్డి...*



**దుబ్బాక మేజర్ న్యూస్...**

ఆదివారం రోజున మాఘ అమావాస్య సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం మహా జాతర పర్వదినం సందర్భంగా చైర్మన్ వెంకటయ్య రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య తరపున ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేసి ఆశీర్వాచన చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి దంపతులు కొండాపూర్ మహేందర్ రెడ్డి దంపతులు కూడవెల్లి సర్పంచ్ రాజు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న...దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దక్షిణ కాశీగా పిలవబడే అక్బర్ పేట- భూంపల్లి మండలంలోని కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఆదివారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారినీ దర్శించుకున్న దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘమాస అమావాస్య రోజు కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా జరుపు కోవడం ఇక్కడి ఆనవాయితీ అన్నారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన మాండవ్య నదిలో పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలుగుతాయన్నారు. జాతర ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు పకడ్బందీగా ఉత్సవ ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్యగారి రాజిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంకేత శర్మ కమిటీ సభ్యులు వెలుపుల యాదయ్య పుద్దోజు ప్రభాకర్ చారి కమటం లతా మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన ..........

# పోలీస్ కమిషనర్...రష్మీ పెరుమాల్





**సిద్దిపేట ప్రతినిధి/ కొమురవెల్లి ,మేజర్ న్యూస్........**

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి జాతరను పురస్కరించుకుని, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ఆదివారం రోజున పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా కమిషనర్ ఒగ్గు పూజారులతో మాట్లాడి, ఆలయ విశిష్టతను ,భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూ లైన్లు , భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యూ లైన్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సిసిటివి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, వాహనాల రద్దీ పెరగకుండా పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని అన్నారు.విధుల్లో ఉన్న పోలీసులు భక్తులతో సమన్వయంతో ఉంటూ, జాతర ప్రశాంతంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ( ఎ ఆర్ ) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసిపి నర్సింలు , స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బానోతు రమేష్ , ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూడ వెళ్లి వాగు జన్మస్థానం చేబర్తి పెద్ద చెరువు కు ప్రత్యేక పూజలు



**-మర్కూక్ మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని కూడవెల్లి వాగు జన్మస్థానం చేబర్తి పెద్ద చెరువు వద్ద గ్రామస్థులు ఆదివారం పువ్వులు చల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూకూడవెల్లి వాగు జాతర ప్రారంభమైన సందర్భంగా పెద్ద చెరువు వద్ద గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కట్ట మైసమ్మ తల్లికి, ఎల్లమ్మ తల్లికి, హనుమాన్ స్వామికి కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాట్లాడుతూ చేబర్తి పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వ దాదాపు 108 ఎకరాల విస్తీర్ణం కలిగిన పెద్ద చెరువు ద్వారా దాదాపు 300 ఎకరాల ఆయకట్టు ఉందని, ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొని అభివృద్ధి చేయాలన్నారు.తెలంగాణలోనే సుమారు 600 మీటర్ల ఎత్తులో ఉన్న చేబర్తి చెరువు జన్మస్థానం కూడవెల్లి వాగు కాలువల ద్వారా 100 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుందని తెలిపారు.దీనిని గుర్తించిన మాజీ సీఎం కేసీఆర్ కొండ పోచమ్మ ప్రాజెక్టును నిర్మించారని గుర్తు చేశారు.చేబర్తి నుండి గంగాపూర్ వరకు చెరువు కట్టపై బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగని కనకయ్య, లావణ్య అంజనేయులు, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త,జీపీఓ రాంబాబు,పోయిల మల్లేశం,తోట అంజనేయులు,బాలకృష్ణ, గంధమల్ల ఈశ్వర్,సత్యం, దయాకర్,నరేష్,రమేష్, మహేష్,నాని, గ్రామస్థులు తదితరులున్నారు.

## పుల్లూరు బండపై శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుల్లూరు బండపై గల ధర్మగుండం (కోనేరు) లో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ గా జరిగిందని ఉత్సవ కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు బండపై ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో 8 ఫీట్ల ఎత్తైన నల్ల రాతితో రూపొందించిన శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన కోనేరులో శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే నాలుగు రోజులపాటు జరిగే బండ జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకులు ఫణిందర్, అర్చకులు వేణుగోపాలచార్యులు, వార్డు మెంబర్ యోగేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ.....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**




ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28 నుండి 31వ వరకు జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లకు బంగారం సమర్పించాలనుకునే భక్తుల కోసం టీజీఎస్ ఆర్టిసి ప్రత్యేక సేవలను ఏర్పాటు చేసిందని తెలియజేస్తూ స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ భవభూతి ఆదివారం రోజున తమ కార్యాలయంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారంలో సమ్మక్క సారలమ్మ దేవతలను పూజించడానికి దండోపతండావులుగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీ అన్నారు.మేడారం వెళ్లలేని భక్తులకు బంగారం ప్రసాదం ఇంటి వద్దకే చేర్చేందుకు టీజేఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ తగు ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు.దేవదాయ శాఖ సహకారంతో మేడారం అమ్మ వాళ్ళ బంగారం ప్రసాదం పాకెట్లు దేవతల ఫోటోతో సహా బెల్లం, పసుపు,కుంకుమ వస్తువులు ఆర్టీసీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు.బంగారం ప్రసాదం ప్యాకెట్ పొందాలనుకునే భక్తులు కేవలం 299 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.భక్తులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్.కశీ.ఇన్ వెబ్ సైట్ లో లాగిన్ ద్వారా లేదా సమీపంలోని టిజిఎస్ ఆర్టిసి లాజిస్టిక్స్ కౌంటర్లో అమ్మవార్ల బంగారం ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చుని సూచించారు.మరింత సమాచారం కొరకు అసిస్టెంట్ మేనేజర్ 7702160630 మరియు కార్గో ఇంచార్జ్ 9514298660 నంబర్లకు సంప్రదించాలని అన్నారు.



## మర్కూక్ మండల ప్రీమియర్ లీగ్ విజేత మర్కూక్

**మర్కూకు మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో గత పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న మండల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ లో ఆదివారం గంగాపూర్ జం మర్కూక్ జట్లు తలపడగా మర్కూక్ విజేతగా నిలిచింది. మర్కూక్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 83 పరుగులు సాధించింది. లక్ష్యదనలో గంగాపూర్ కేవలం 56 పరుగులు మాత్రమే సాధించి ఓటమిపాలైంది. ఈ సందర్భంగా రన్నర్ విన్నర్ జట్లకు మర్కూక్ సర్పంచ్ రాణి మల్లేశం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు యువకులు తదితరులు

## అంకిత భావంతో పనిచేయాలి..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

విద్యార్థులను తీర్చిదిద్దే విషయంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ)నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే విధుల పట్ల నిబద్ధతతో ఉండేలా చొరవ చూపాలన్నారు.జిల్లా ఎస్టియు ఆర్థిక కార్యదర్శి రామంచ రవీందర్, అసోసియేట్ అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్,మండలాధ్యక్షుడు నారోజు శంకరాచారి, కార్యదర్శి రాజమల్లు,ఉపాధ్యాయులు,నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీమండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,శానగొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.



# మేమే గెలిపించాం మా మాటే వినాలి అన్న ధోరణి!

## - గ్రామపంచాయతీల్లో ప్రజాప్రతినిధుల పెత్తనం

కొండాపూర్ మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీల పరిధిలో కొన్ని చోట్ల ప్రజాప్రతినిధుల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. "మేం గెలిపించారా మా మాటే వినాలి, మేం చెప్పిందే చేయాలి" అంటూ రిజర్వేషన్ గ్రామాల్లో గెలిచిన సర్పంచులపై కొందరు ప్రజాప్రతినిధులు పెత్తనం చెల్లాయిస్తున్నారని విస్తృత ప్రచారం సాగుతోంది. సర్పంచులు--ఉపసర్పంచులు ఒకే స్థాయిలో ఉండాలన్నట్లు వ్యవహరిస్తూ, అధికారాలు సమానంగా ఉండాలన్న భావనతో కొంతమంది ఉపసర్పంచులు గ్రామాల్లో ముందుకెళ్తున్నారని చర్చ జరుగుతోంది. దీంతో తమ గౌరవం తగ్గుతోందని కొందరు సర్పంచులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇక కొన్ని గ్రామపంచాయతీల్లో సీసీ కెమెరాల నిఘాలోనే పనులు జరగాలి అంటూ అధికారులను ఆదేశించిన ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది ప్రజాప్రతినిధులు మరింత ముందుకెళ్లి, గ్రామపంచాయతీతో పాటు గ్రామ రెవెన్యూ శివారు పరిధిలో జరిగే ప్రతి అభివృద్ధి పని తమ కనుసన్నల్లోనే జరగాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారని తెలుస్తోంది. ప్రజలతో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విధులు, నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని గ్రామస్థులు గుర్తుచేస్తున్నారు. ప్రతి విషయంలో పెత్తనం చెల్లించాల్సిందే అన్న నిబంధన ఎక్కడా లేదని, చట్ట పరిధిలో హక్కుల మేరకే వ్యవహరించాలని వారు అంటున్నారు. చట్టానికి అతీతంగా, నిబంధనలను పక్కనపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే మాత్రం ప్రజల నుంచి వ్యతిరేకత తప్పదన్న ఊహాగానాలు గ్రామాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు గ్రామ స్వయంపాలన వ్యవస్థ భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారుతున్నాయి.

## వనదుర్గ ఆలయంలో మౌని అమావాస్య పూజలు



జన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఏడుపాయల వనదుర్గ ఆలయంలో ఆదివారం మౌని అమావాస్య సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అత్యంత పవిత్రమైన మౌని అమావాస్య సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. జిన్నారం మున్సిపల్ లో ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది.

## ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ చేర్మెన్ వై.నరోత్తం



జహీరాబాద్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఆదివారం ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం, మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ ల అభ్యున్నతికి అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేసిందని, ముదిరాజ్ లకు ఎనలేని సేవలు చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీష్ రావులకే దక్కిందని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ లకు అండగా ఉంటుందని, ముదిరాజులందరు ఐక్యమత్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంజిమ్, విజయ్ కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు బి.నారాయణ ముదిరాజ్, బి.సంగన్న ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, యస్.గోపాల్ ముదిరాజ్, మాణయ్య ముదిరాజ్, యస్.శ్రీనివాస్ ముదిరాజ్, విఠల్ ముదిరాజ్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ గ్రామ శివారులో గల మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో 2026 2027 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కొరకు ఆరవ తరగతి 100 సీట్లు కలవు. ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు, ఖాళీగా ఉన్న సీట్లు కొరకు 19 -04 -2026 నాడు ప్రవేశ పరీక్ష నిర్వహింపబడునని ప్రిన్సిపాల్ మన్నె దీన తెలియజేసినారు .ఓసి అభ్యర్థులు రూపాయలు 200/ ఎస్సీ, ఎస్టీ, బీసీ ,ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూపాయలు 1 25/బి ఫీజు చెల్లించి ,ఆన్లైన్లో దరఖాస్తు చేయవలెను. వెబ్సైట్, టి జియంయస్ తెలంగాణ గవర్నమెంట్ ఇన్.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



సంగారెడ్డి,మేజర్‌న్యూస్ (ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్, మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఎన్టీఆర్ నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఎవరలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పోతిరెడ్డి పల్లి చౌరస్తా లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగామెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ మాట్లాడుతూ వెండితేర ఇలావేల్పు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు, పేద వర్గాలకు 2 రూపాయలకె కోలో బియ్యం, పేదల కడుపు నింపిన మహనీయులు బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ నాయకులను తాయారు చేసిన గొప్ప మహానీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నొ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. మాజీ జిల్లాపరిషత్ చేర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే తెలంగాణ లో పటేల్ పట్వారీ వ్యవస్థ తీసివేసి బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా రాజకీయంగా పైకి తీసుకువచ్చిన మహనీయులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. అనంతరం నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్, మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ ఆడహాక్ కమిటీ సభ్యులు బందెన్న గౌడ్, మల్లేష్ యాదవ్, ప్రకాష్, హనుమంతరెడ్డి, మానెయ్య గౌడ్, నాగేంద్ర గౌడ్ (నాని ), కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి



జహీరాబాద్ మేజర్ న్యూస్ :తెలుగు ప్రజల ఆరాధ్యదైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని రాంనగర్ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుగు జ్యాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప నాయకుడని కొనియాడారు. వారి అడుగుజాడలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండమీది శ్రీనివాస్, సురేష్, కె.రాంచందర్, టి.శివన్న, డి.మాణిక్ ప్రభు గౌడ్, చెంగల్ జైపాల్, నాగరాజ్, లక్ష్మన్, యస్, శ్రీనివాస్, చేన్ మల్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

### - సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ డిమాండ్



బెజ్జంకి,మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రజా,కార్మిక,రైతు,కూలి వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన జీపు జాతలో వారు మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాధ్యక్షులు తాడూరి రవీందర్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అభిషేక్,సిఐటియు నాయకులు సంగ ఎల్లయ్య,బొమ్మిడి సాయికృష్ణ,బోనగిరి లింగం, లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే 765 డిజి పై సెంట్రల్ లైట్లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్రఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య



దుబ్బాక మేజర్ న్యూస్. మాఘ అమావాస్య పురస్కరించుకొని శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నేషనల్ హైవే 765 డి జి సెంట్రల్ లైట్లు నుచైర్మన్ వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ లైట్ల ఏర్పాట్లకు శ్రమించిన అక్బర్ పేట భూంపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మండల కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ చైర్మన్ వెంకటయ్య తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి వార్డ్ సభ్యులు మాజీ ఎంపిటిసి ఉల్లెంగళ నవ్య-నరేష్ అక్బర్ పేట మాజీ సర్పంచ్ స్వరూప బుచ్చయ్య ఆత్మ కమిటి డైరెక్టర్ రమేష్ మాజీ సర్పంచ్లు ఉపసర్పంచ్లు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబీకులు గ్రామస్తులు విద్యుత్ అధికారులు పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప బస్తీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి మహాప్రభో



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం డివిజన్ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తీలో డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతోందని దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ కాలనీ మహిళలతో కలిసి ఆదివారం ఆందోళన చెందుతున్నారు. సమస్యపై ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మ్యాన్ హెూల్ లో నుంచి పొంగిపొర్లుతున్న మురుగునీరు ఇళ్ల ముంగిళ్లలో చేరుతుండడంతో స్థానికంగా దుర్గంధం నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం కాలనీలోని డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం



పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్ : మాఘమా అమావాస్య పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు అల్లాదుర్గం టేక్మాల్ పాపన్నపేట కల్హేర్ నిజాంపేట్ నారాయణఖేడ్ తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయ సమీపంలోని కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. భక్తులందరికీ కిష్టప్ప గారి సంగమేశ్వర్. దంపతులు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు.. పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.




# ఏడుపాయల్లో మాఘ స్నానమాచరించిన వేలాదిమంది భక్తజనం

## – జనారణ్యంగా మారిన మంజీర తీరం

పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయలకు జనంతో పోటెత్తింది. ఎల్లలు దాటి వచ్చిన వేలాదిమంది భక్తజనంతో ఏడుపాయల క్షేత్రం జనారణ్యమైంది. ఆదివారం మాఘ అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తజనంతో వనమంతా కిక్కిరిసిపోయింది. పవిత్ర మంజీరాలో మాఘ స్నానం ఆచరించి భక్తి పరవశులయ్యారు. అనంతరం వనదుర్గమ్మను దర్శించి నీరాజనం పలికారు. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. సారే, కిరీటం, ముక్కుపుడక, పుష్పాల అలంకరణలో వన దుర్గమ్మ శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. చెక్ డ్యాం, వనదుర్గా ప్రాజెక్టు, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీపాయల వద్ద జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎంతో సౌకర్యంగా మారింది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి జల్లుల కింద ఉత్సాహంగా పుణ్యస్నానాలు ఆచరించి తల్లికి నీరాజనం పలికారు. వన దుర్గమ్మ నామస్మరణలతో ఏడుపాయల పరిసర ప్రాంతాలు హోరెత్తాయి. పలువురు భక్తులు సాంప్రదాయబద్ధంగా అందంగా తీర్చిదిద్దిన గండ దీపాలు, బోనాలను డప్పు చప్పుల్ల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మకు సమర్పించారు. అనంతరం ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని





చెట్ల కింద భోజనాలు చేసి సాయంత్రం ఇళ్లకు తిరుగు పయనమయ్యారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, బ్రహ్మాచారి, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ శర్మ, ఏర్పాట్లను పర్యవేక్షించారు. పలువురు భక్తులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అదనపు ఎస్పీ మహేందర్ డీఎస్పీ ప్రసన్నకుమార్ రూరల్ సీఐ జార్జ్ టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో సుమారు 250 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



జహీరాబాద్ మేజర్ న్యూస్ : పేదల సంక్షేమం కొసం ముఖ్యమంత్రి సహాయ నిది ఒక వరంలాంటిదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. ఆదివారం శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని అల్గోల్, అర్జున్ నాయక్ తాండ, ఖాసీం పూర్, హొతి (బి ), సత్వార్ మల్చేల్మా తాండ, రాయిపల్లి (డి )గ్రామాలకు సంబంధించిన చెక్కులను రూ. 440500 లక్షలను మండల సర్పంచులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు మచ్చేందర్, రాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాథోడ్, బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ సర్పంచులు జగదీశ్, చందర్ చవాన్, విజయ్ ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, చంద్రకాంత్ రెడ్డి, గులాబ్ సింగ్, విజేందర్ రెడ్డి, పర్వేజ్, వీర్ శెట్టి, సహీద్, అల్గోల్ ఉప సర్పంచ్ బుజ్జమ్మ, హొతి బి ఉప సర్పంచ్ విష్ణు ,సత్వార్ ఉప సర్పంచ్ నాగేష్, రాయిపల్లి ఉప సర్పంచ్ స్వామిదాసు, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, బక్కన్న, వైస్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఆల్గోల్ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ తదితరులు ఉన్నారు. స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు సహకారంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమమే ద్యేయంగా పని చేస్తూ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు.

# బ్రమరాంబ మల్లికార్జున దేవస్థానంలో మౌని అమావాస్య సందర్భంగా అభిషేకం అన్నదాన కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం లోని బ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం మౌని అమావాస్య సందర్భంగా అభిషేకం,అన్నదాన కార్యక్రమం నిర్వహించదం జరిగింది.ఈ సందర్భంగా అన్నదాత నామ రాంచందర్ దంపతులు, వారి కుమారుడు నామ శ్రవణమాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఆలయ పూజారి బస్వరాజ్ స్వామి మౌని అమావాస్య గురించి వివరించడశీ జరిగిశీధి అని ఈ అవ్కాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భశీగా పూజాధి కార్యక్రమానికి వీచిన శివస్వాములకు బిక్ష ఏర్పాటు చేసి వర్రి ఆశిష్యులు తీసుకో డం జరిగింది .ఆలయ పూజారి ఆలయ విశేషత గురించి వివరించి ప్రతి వొక్కరు దైవ మార్గంలో నడవాలని ఆద్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలు పాల్గోనాలని సూచించారు .ఈ కార్యక్రమములో శివస్వాములు శ్రవణ్ కుటుంబ సబ్యులు ప్రజలు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన రాయిలాపూర్ సర్పంచ్ స్వప్న శేకులు



కౌడిపల్లి మేజర్ న్యూస్:మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన పోతురాజు కిష్టయ్య ఆదివారం నాడు చనిపోయిన విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబాన్ని సర్పంచ్ స్వప్న శేకులు పరామర్శించి మేనిఫెస్టోలో భాగంగా బాధిత కుటుంబానికి రూ: 7500 గ్రామ సర్పంచ్ స్వప్న శేకులు ఆర్థిక సహాయం అందించారు. మరియు ఉపసర్పంచ్ తమ్మిలి సంతోష్ కుమార్ కూడా రూ: 2000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉన్నారు.

# మంజీరా యూత్ అధ్యక్షునిగా......గొట్టం బైరయ్య



**మిరుదొడ్డి, మేజర్ న్యూస్..**

మండల కేంద్రంలోని మంజీర యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా గొట్టం బైరయ్యను ఏకగ్రీవంగా ఆదివారం రోజున ఎన్నుకున్నారు. కార్యనిర్వహణ అధ్యక్షులుగా గద్దం అంజయ్య , ప్రధాన కార్యదర్శిగా బోయిని శ్రీనివాస్, క్యాషియర్ గా ధర్మారం దశరథం, ఉపాధ్యక్షులుగా మర్గారి స్వామి, అందె సతీష్, చెన్నై ప్రశాంత్,క్రీడా కార్యదర్శులుగా గుడ్డేల రాజు, చెన్నై లచ్చయ్య, మంగోలు భాను, మీడియా ఇంచార్జీ గా పంతకాని రామ చంద్రం,వేముల బాలరాజ్, తోట వెంకట్ రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జీగా పూస రాజు, ఎర్రోళ్ల కుమార్, గౌరవ సలహాదారులు గా ప్రీథ్వీ రాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగ భూషణం, బోయిని లక్ష్మయ్య,ఎర్రమైన బాలయ్య, సిద్దాల సత్తయ్య,చెన్నై భూపాల్,ర్యాకం మల్లేశం, అందె భూమయ్య,కాస ప్రకాష్, నేరండ్ల రాజు, అందె రామ చంద్రం,మద్దెల రాజము,చిన్నగల నాంపల్లి మద్దెల పర్శ రాములు,గద్దం గంగాధర్,అయ్యోరి బాలయ్య,ధర్మారం కుమార్ చెప్యాల రాములు, గున్నాల బాలయ్య,సుతారి రవి, కీసరి శంకర్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,లగాన్,నేరండ్ల లచ్చగౌడ్, చెన్నై నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి : మిద్దె శివ




**కొండపాక, మేజర్ న్యూస్:**

క్రీడల వల్ల స్నేహ భావం పెంపొందుతుందని, నేటి యువత సెల్ ఫోన్ లకు బంధీలుగా మారిన తరుణంలో ఇలాంటి క్రీడలు యువత ప్రతిభ పాటవాలను వెలికితీస్తాయని దుద్దెడ గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో స్వర్గీయ ఉనుగూరి సత్తయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉనుగూరి జైపాల్ నిర్వహించిన దుద్దెడ గ్రామస్థాయి ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉరుకుల పరుగుల సమాజంలో యువత మానవీయ విలువలు నేర్చుకోవడం లో వెనుకబడిపోతున్నారని, చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే సామాజిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని, భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలన్నారు. టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని మరిన్ని విజయాలు సాధించి వారు పుట్టిన ఊరి పేరు నలుమూలలా తెలిసేలా చేయాలని, ఇలాంటి ఆటలు స్నేహభావంతో ఆడి తోటి క్రీడాకారులతో స్నేహ బంధాలను మరింతగా బలపరుచుకోవాలని తెలిపారు. తండ్రి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన జైపాల్ ను ఆయన తో పాటు కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు అభినందించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మంచాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు ఆరెపల్లి మహదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బారాస మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గురజాడ బాలాజీ, బారాస సీనియర్ నాయకులు అనంతుల నరేందర్, గోనె శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, దోమల ఎల్లం యాదవ్ లతో పాటు వద్దకొండ శ్రీనివాస్, నర్ర సంతోష్ యాదవ్, పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్, కాట రమేష్, పాతర్ల కొండల్, కందుగుల కరుణాకర్, శ్రీశైలం యాదవ్, జక్కుల ఒజయ్య, రొద్ద ప్రవీణ్, గూడెం శంకర్, గున్నాల నరేష్, దోమల దుర్గ ప్రసాద్, బాకీ ప్రభాకర్ పలు యువజన సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

# మండల లింగాయత్ అధ్యక్షుడిగా పూడూరి శ్రీనివాస్



**మిరుదొడ్డి , మేజర్ న్యూస్.......**

మండల లింగాయత్ నూతన కమిటీ అధ్యక్షుడిగా పూడూరి శ్రీనివాస్ ఏక గ్రీవంగా ఆదివారం రోజున ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.సిద్దిపేట నుండి మలుపల్లికి కులస్తులు పెద్దలు వీరశైవ లింగాయత్ లింగ బలిజ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.మండల బంధువులందరికి నమస్కారాలు తెలుపుతూ మండల కులస్తుల అందరితో కలిసి వీరశైవ లింగాయత్ మండల కమిటీ ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలో లింగాయత్ సమస్యల పరిస్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడితో పాటు మండల వీరశైవ లింగాయత్ సభ్యులు గాజుల రాజమౌళి, పూడూరి రమేష్, పూడూరి భాస్కర్, పూడూరి వీరభద్రస్వామి, పూడూరి రాజు, పూడూరి వీరేష్, ఆంజనేయులు, పూడూరి కృష్ణ, పూడూరి మహేష్, దినేష్, నరేష్..పూడూరి సుభాష్, సురేష్. పూడూరి రవి, అజేయ్, కార్తిక్, రఘు, చింటూ తదితరులు పాల్గోన్నారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

**సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి**

**బాలాజీ నగర్ లో ఎన్టీఆర్ వర్ధంతి దినోత్సవం**




**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప ప్రజానాయకుడు ఎన్టీఆర్ అని గుండ్ల మహేందర్ రెడ్డి అన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చేందుకు నందమూరి తారక రామారావు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పేరు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు వీరాచారి ,దమ్మయ్య, నాయుడు, సందీప్ రెడ్డి, ప్రభువు, జగదీష్, దినేష్, భవాని , ప్రవీణ్ , వర్మ ,హరీష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరు బండకు పోటెత్తిన భక్తజనం

**-గంటల తరబడి క్యూ లైన్ లో భక్తుల పడిగాపులు**



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో సుమారు వంద ఎకరాల బండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం మాఘ అమావాస్య రోజున ప్రారంభమయ్యాయి. జాతరకు తొలిరోజున భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తి, పవిత్ర గుండం లో స్నానాలను ఆచరించి, స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా స్వామి వారికి ఉదయం సుప్రభాతం, అభిషేకం తదితర సేవలను వంశపారంపర్య అర్చకులు చిలకమర్రి వెంకట ఫణి కుమారా చార్యులు నిర్వహించగా, గ్రామ సర్పంచ్ లత వెంకట్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించారు. సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ రాజేష్ ల ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ను ఏర్పాటు చేశారు.

***గంటల తరబడి క్యూ లైన్ లో భక్తుల పడిగాపులు..***

జాతర లో బాగంగా పుణ్య స్నానాల అనంతరం స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లలో వేచి చూశారు. గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు తమకు చెందిన వ్యక్తులను మరో దారి గుండా వారికి సంబంధించిన భక్తులను ఆలయం లోపలికి పంపడంతో భక్తులు నిరాశవ్యక్తం చేశారు.

